అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com
# అక్షరకలం
తెలుగు దినపత్రిక
aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955


సంపుటి : 17 సంచిక : 215 | 14-09-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## దేశానికి మణిహారం
# మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుత వాతావరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

వివరాలు 2లో..





మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు.



## తెలంగాణ ఆకాంక్షను చాటిన సకల జనుల సమ్మె

### ఆనాటి ఘట్టానికి 14 ఏండ్లు పూర్తి... కెటిఆర్ ట్వీట్

తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోద్ధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

వార్త 2లో

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

### కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్‌కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే.. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి



అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు- తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు ఉందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ తప్పించుకోవడానికే.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్ఎస్ దూరంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## కృష్ణా జలాల వాటాలో
# రాజీ లేదు

- రాష్ట్రానికి రావాల్సిన 71 శాతం రాబడతాం
- ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

వివరాలు 2లో..



కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.



## కొండాసురేఖ- నాయిని మధ్య మళ్లీ విభేదాలు

### ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు

వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నా యి. భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ- విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది.

వార్త 2లో



## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

### నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు

వార్త 2లో

### ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా
# విధులు నిర్వహించాలి

**అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం**

**అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీ-మ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు.



## ఇంటర్ బోర్డు భూముల ఆక్రమణ

### ఆక్రమణలు కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధి సర్వే నంబర్ 217లోని 12 ఎకరాల భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా (అధికారులు కూల్చివేశారు. 2011లో ఈ భూములను బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్‌కు ప్రభుత్వం కేటాయించింది. వీటిని ఇటీవల ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టింది. ఈక్రమంలో ఫిర్యాదు అందుకున్న హైడ్రా చర్యలు తీసుకుంది. శనివారం పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.



## గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం: హరీష్ రావు

గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేయాలనుకోవడం దుర్మార్గమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.

వార్త 2లో

# తెలంగాణ ఆకాంక్షను చాటిన సకలజనుల సమ్మె

## ఆనాటి ఘట్టానికి 14 ఏండ్లు పూర్తి...కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు. సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు– శాంతి యుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. ఔర్ ఏక్ ధక్కా..తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు– శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, ఔర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కొండాసురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

## ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు

వరంగల్, అక్షరకలం ప్రతినిధి

వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి. భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ– విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

# గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం: హరీష్ రావు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

గ్రూప్–1 పరీక్షలపై హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేయాలనుకోవడం దుర్మార్గమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పోస్టులకు మంత్రులు, అధికారులు రూ. లక్షలు లంచం అడిగారని చెబుతున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. గ్రూప్–1 పోస్టులకు రూ. లక్షల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలనుకోవడం సిగ్గు చేటు– అని తప్పుదిద్దుకోకుండా అప్పీల్ కి వెళ్లాలనుకోవడం సరికాదని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని, అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు.

# కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

## రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం

## ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం

## న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు–, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 811 టీ–ఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. –ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని –ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీ–ఎంసీల నీటిని అందుబాటు–లో ఉంచడంతో పాటు– ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా –ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీ–ఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా –ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

# దేశానికి మణిహారం మణిపూర్





## మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం

## రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ

## శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం

## రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ

## మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

ఇంఫాల్, అక్షరకలం ప్రతినిధి




మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపూర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపూర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపూర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపూర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపూర్ లో మోడీ పర్యటించారు. మణిపూర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపూర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపూర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపూర్ లో రైల్ కనెక్టివిటీ– భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపూర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపూర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు–చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు–ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపూర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ–లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు–చేసుకోవడంతో పాటు– తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పూర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు–దిట్టమైన భద్రతా ఏర్పాట్లు– చేసింది. మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

# గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

## 2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్

## అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు


## నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం

## నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్ధిపేట,అక్షరకలం ప్రతినిధి



గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్ధిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్ధిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ– ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్.. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది. మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాము. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హరీశ్ అన్నారు. వెటర్నరీ కాలేజ్ ని సిద్ధిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్ కి తరలించారు. సిద్ధిపేటకు అన్యాయం చేశారు. వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాము. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుందని హరీశ్ పేర్కొన్నారు. మరిన్ని జాబ్ మేళాలు మీకోసం ఏర్పాటు– చేస్తామని యువతకు భరోసా కల్పించారు. మొన్న నేను లండన్ కి వెళ్ళినప్పుడు కూడా మన ఐటీ–టవర్లో కంపెనీలు ఏర్పాటు– చేయాలని అక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలను కోరడం జరిగింది. ఈసారి ఎంతమందికి అవకాశం వస్తే అంతమంది ఉద్యోగాల్లో చేరాలని కోరుతున్నాను. దాదాపు 30 కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయి. మీ ఆలోచన సిద్ధిపేట నుండి హైదరాబాద్‌కి పరిమితం కావద్దు. ముంబై కో, ఢిల్లీ అక్కడి నుండి ప్రపంచవైపుకు సాగాలి. ఇతర దేశాల్లో మన దగ్గర నుంచి వెళ్లిన పిల్లలు చదువుతూ చిన్న ఉద్యోగం అయినా చేస్తూ వారి కలలను సహకారం చేసుకుంటారు. ఇక్కడ మనమూ ఈ జాబ్ చేయాలా అంటే చిన్న ఉద్యోగం చేయాలనే అనుకుంటాం కానీ అక్కడ ఉద్యోగం చేయడమే గౌరవంగా భావించి చిన్నదైనా, పెద్దదైన చేస్తూ వారి లక్ష్యాన్ని సాధిస్తారు. మీరు కూడా మొదటి అడుగు వేయండి. పోటీ– ప్రపంచంతో పోటీ–పడి జీవితంలో మిమ్మల్ని మీరు సాధించండని హరీశ్ యువతకు హరీశ్ మార్గదర్శనం చేశారు.



# కింది రాష్ట్రాలకే మిగులు జలాల హక్కు

## విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు

గుంటూరు,

మిగులు జలాలలను కింది రాష్ట్రాలు ఉపయోగించుకునే హక్కు ఉందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. గోదావరి మిగులు జలాలను ఉపయోగించుకునే హక్కు ముమ్మాటికీ ఎపికి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో కోస్తాంధ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన అన్నారు. గుంటూరు బాలానంద కేంద్రంలో ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో 'నదీ జలాల హక్కుల పరిరక్షణ, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ కేంద్రీకృతంగా అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేశారన్నారు. గత 40 ఏళ్లలో ఒక్క భారీ సాగునీటి ప్రాజెక్టు కూడా కోస్తాంధ్రకు రాలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దశాబ్దాలుగా జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం అంతా రైతుల అవసరాల కోసమే జరగాలని చెప్పారు. మిగులు జలాలు వాడుకునే హక్కు చివరి రాష్ట్రం ఏపీకి ఉంది. ఒక బేసిన్‌నుంచి మరో బేసిన్‌కు నీరు తరలించుకోవచ్చు. ఈ విషయాలు బచావత్ ట్రైబ్యునల్ గతంలో స్పష్టం చేసింది. కానీ తెలంగాణ అనవసర రాద్ధాంతం చేసి మిగులు జలాలపై అసత్య ప్రచారం చేస్తోంది. దీన్ని సాకుగా చూపి తెలంగాణ అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కింద సముద్రంలోకి పోతున్న జలాలపై పేచీ పెట్టడం సరికాదన్నారు. బనకచర్ల పేరుతో ఇటీవల చంద్రబాబునాయుడు కొత్త ప్రతిపాదన తేగా తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో ఇప్పుడు దీనిని బలంగా ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఈ ప్రతిపాదనలపై వివిధ వేదికల ద్వారా ప్రచారం చేయిస్తున్నట్లు అర్థం అవుతోంది.

# పితృపక్షాల్లో తర్పణాలు వదలాలి

## (ఆధ్యాత్మిక చింతన )

తిరుపతి

పితృ దోషం ఉంటే ఏ పని చేసినా కలసి రాదు.. ఆరోగ్య సమస్యలు.. ఆర్థిక సమస్యలు.. అన్ని రకాలుగా ఇబ్బందులు వేధిస్తూ ఉంటాయి. పితృదోషం నివారణకు మహాలయ పక్షాల్లోకొన్ని పద్ధతులను పాటించాలని పండితులు చెబుతున్నారు. తించిన మనపూర్వీకులకు ఏటా తర్పణాలు వదలాల్సి ఉంటుంది. వారుచనిపోయినతిథి ఆధారంగా ఏటా తద్దినం లాంటిది పెట్టాలి. అలా చేయనిపక్షంలో పితృపక్షాల్లో అయినా తర్పణాలు వదలాలి. ప్రస్తుతం పితృ పక్షం.. మహాలయ పక్షాలు కొనసాగుతున్నాయి. పితృ దేవతలను అర్చించేందుకు.. వారి ఆశీస్సులు లను పొందేందుకు .. పితృ దేవతలు ఈ నెల 21 వ తేది వరకు అంటే బాద్రపదమాసం అమావాస్య వరకు భూమిపై సంచరిస్తారని ఓ నమ్మిక. బాద్రపదమాసం చివరి 15 రోజులు అంటే కృష్ణ పక్షంలో పితృదేవతలను సంతృప్తి పరచాలని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు అసంతృప్తితో ఉంటే వారి వారసులు అనేక ఇబ్బందులు పడతారని, ఆర్థిక సంక్షోభం.. ఆరోగ్య సమస్యలు కలుగుతాయని చెబుతున్నారు పండితులు. పూర్వీకులను సంతృప్తి చెందితే.. ఈతి భాధలు.. ఆర్థిక బాధల నుంచి.. ఆర్థిక బాధల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఒక్కోసారి .. పూర్వీకులకు ఆబ్దికాలు నిర్వహించడం సాధ్యపడకపోవచ్చు. అలాంటి సమయంలో వారి ఆకలి తీరక వారసులకు శాపం పెడతారు. అలాంటి వారు పితృ పక్షాల్లో అంటే బాద్రపద మాసం కృష్ణ పక్షంలో పూర్వీకులకు శ్రాద్ధం.. పిండ ప్రదానం.. తర్పణాలు వదలాలని పండితులు చెబుతున్నారు. అలాకాని పక్షంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటారు. ఎంత సంపాదించినా చేతిలో చిల్లిగవ్వ ఉండదు. ఎప్పుడూ ఏదో అనవసరమైన తప్పని ఖర్చులు వెంటాడుతుంటాయి. అప్పులు పెరగుతాయి. అంతే కాదు వివాహం విషయంలో చాలా సమస్యలు వెంటాడుతాయి. సంబంధాలు నిశ్చయమైనట్లే అయి ఆగిపోతాయి. ప్రతి విషయంలో ఉద్రిక్త పరిస్థితులు ఉంటాయి. కొంతమంది ఎప్పుడూ అనారోగ్యానికి గురవుతుంటారు. దీర్ఘకాలిక రోగాలు వేధిస్తుంటాయి. ఏ విషయంపై శ్రద్ద పెట్టలేకపోతారు. ప్రతి పని విషయంలో కూడా ఆటంకాలు ఏర్పడుతాయి. ఇలాంటి సంకేతాలు జీవితంలో తరచూ సంభవిస్తుంటే.. అలాంటి వారికి పూర్వీకుల శాపం ఉందని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు మరణించిన తిథి రోజు కచ్చితంగా శ్రాద్ధ కర్మలు నిర్వహించాలి. పితృపక్షాలసమయంలో పెద్దలకు..ఆహారం.. నీరు..నువ్వులతో .. తర్పణాలు వదలాలి. పూర్వీకులను అర్చించాలి. బ్రాహ్మణులకు స్వయం పాకం .. దక్షిణ.. వస్త్రదానం చేయాలి. పేదలకు, పేదలకు ఆహారం, బట్టలు, ధాన్యాలు, డబ్బు.. దానం చేయాలి. ఇలా చేయడం వలన పూర్వీకుల ఆత్మ శాంతించి సౌఖ్యం లభిస్తుందని పురాణోక్తి.

# కారు దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

## ఏడుగురు నిందితుల అరెస్ట్

## కారు డ్రైవర్ మధు సూత్రధారిగా గుర్తింపు

హైదరాబాద్,

శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారి దోపిడీని పోలీసులు ఛేదించారు. కారులో వెళుతున్న వ్యాపారిని అడ్డగించి దోచుకున్న కేసులో పోలీసులు వెంటనే దుండుగులను పట్టుకోగలిగారు. దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవారం అర్థరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు. వికారాబాద్ వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని మధు తన గ్యాంగ్‌కు చెప్పాడు. అనంతరం మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి దుండగులు నగదు బ్యాగుతో పరారయ్యారని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ వికారాబాద్‌లో తనకు రావాల్సిన రూ.40 లక్షల కోసం డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం పంపారు. వారిద్దరూ డబ్బు తీసుకొని కారులో తిరుగు ప్రయాణ మయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్–పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత నిందితులు.. తుపాకీ, కత్తితో బెదిరించి డబ్బులు దోచుకెళ్లారు. అయితే కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి పట్టుకున్నారు.

# మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

హైదరాబాద్,

మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు– సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు–మండలం పెంచికలపాడు.

# భారత్, చైనాలపై టారిఫ్‌ల విధించండి

## జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి

## ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటూ వెల్లడి



వాషింగ్టన్,

రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు–, జి 7 దేశాలు అంగీకరించినట్లు– తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపా దించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశ మయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు–బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనా లపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు– తెలుస్తోంది. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం.

# విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం

## మూడు రాజధానుల పేరుతో జగన్ నాటకాలు

## కూటమి ద్వారా ఎపిలో అభివృద్ధి పరుగులు

## నేడు విశాకలో సారథ్య సమావేశానికి నడ్డా రాక

## బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వెల్లడి





విశాఖపట్నం

గత జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడిందని,దీనిని ప్రజలు అప్పుడే ఎలా మరచిపోతారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. శనివారం విశాఖపట్నంలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాధవ్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. విశ్వాఖ ప్లాంట్‌కు ఎలాంటి ఢోకా లేదన్నారు. అమ్మడం అన్న పరిస్థితి లేకుండా ఆర్థిక సాయంతో కేంద్రం ఆదుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని మొదట కోరింది బీజేపీనే. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఏదో జరిగిపోతోందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని ఎందుకు బయటకు చెప్పడం లేదని పీవీఎన్ మాధవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. విశాఖలో సారథ్యం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని... ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలోని ప్రతి కార్యకర్త పని చేయాలనే విధంగా సారథ్యం యాత్ర చేపట్టామని వెల్లడించారు. సారథ్యం యాత్రలో వైతాలికులను గుర్తించి వారిని స్మరించుకున్నామని తెలిపారు. సారథ్యం యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అక్టోబర్ 2తేదీన ఏపీవ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తాం. నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సాహసోపేతమైన నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటిస్తారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమైంది. విశాఖలో 'సారథ్యం' బహిరంగ సభను ఆదివారం నిర్వహించనున్నట్లు మాధవ్ తెలిపారు. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు–.. రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు. విశాఖలోని రైల్వే మైదానం వేదిక ఈ సభ జరగనుంది. 'సారథ్యం' బహిరంగ సభలో విశాఖలోని పార్టీ ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నట్లు– మాధవ్ తెలిపారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చింది. ఈ యాత్రలో చాయ్‌పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని మాధవ్ పేర్కొన్నారు.

# ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేం

## జగన్‌కు దమ్ముంటే మెడికల్ టెండర్లలో పాల్గొనాలి

## కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్

గుంటూరు

ప్రజలను జగన్ ఎప్పుడో ఒకసారి మోసం చేయొచ్చు.. కానీ ప్రతిసారి మోసం చేయలేరని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. గుంటూరు, రాజధాని ప్రజలు బాగా తెలివిగల వారని పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు. ఐదేళ్ల పాలనో ప్రజలనో మభ్య పెట్టారని, రాష్ట్రాన్ని దోచుకున్నారని అన్నారు. ఇంవతకన్నా దారుణం ఉంటుందా అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్ విసిరారు. జగన్‌కు చేతనైతే మెడికల్ కళాశాలల్లో టెండర్లు పాడుకొని.. అభివృద్ధి చేయాలని ఛాలెంజ్ విసిరారు. శనివారం గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాలను పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నజీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. ఎవరికీ అధికారం ఇవ్వాలో ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఎయిమ్స్‌కు నీళ్లు, రోడ్లు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ మహిళా కళాశాలను కూడా కాపాడలేని అసమర్థత జగన్ ప్రభుత్వానిదని విమర్శించారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం చూస్తే నవ్వు వస్తోందని ఎద్దేవా చేశారు. టీ–డీపీ హయాంలోనే మెడికల్ కళాశాలకు అనుమతి తీసుకున్నామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు జగన్ ఏదో తానే కష్టపడి తెచ్చినట్లు– మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సె–టైర్లు గుప్పించారు.

# బి ఫార్మసి విద్యార్థి మైథిలిప్రియ దారుణ హత్య

## రూమ్‌కు పిలిచి కత్తితో పొడిచిన స్నేహితుడు నిఖిల్

నెల్లూరు,


నెల్లూరులో అమానుష ఘటన చోటుచేసుకుంది. కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద బీఫార్మసీ విద్యార్థిని మైథిలి ప్రియ దారుణ హత్యకు గురైంది. ఇటీవల బీఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తిచేసింది మైథిలిప్రియ. ఆమెతో మాట్లాడాలని స్నేహితుడు నిఖిల్ రూమ్‌కి పిలిచి, కత్తితో పొడిచి చంపేశాడు. అయితే, మైథిలిప్రియ ప్రేమకు నిరాకరించినందుకే నిందితుడు హతమార్చి ఉంటాడని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. యువతిని హత్యచేసిన అనంతరం పోలీసు స్టేషన్‌లో నిందితుడు నిఖిల్ లొంగిపోయాడు. మైథిలిప్రియ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కి తరలించారు. మైథిలిప్రియ మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిందితుడు నిఖిల్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మృతురాలి కుటుంబసభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !

ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కోక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ధ రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం




లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

# రానున్న దశాబ్దకాలంలో మారనున్న రూపురేఖలు

### ఖఠిన చర్యలతో అభివృద్ది వైపు దూసుకెళ్తున్నాం

### స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు

### అమరావతిలో నిర్వహించినకాన్‌క్లేవ్‌లో చంద్రబాబు

**అమరావతి,**

భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నానని అన్నారు.

# తురకపాలెం సమస్యలపై ప్రత్యేక దృష్టి

### పరీక్షల నివేదికలు రాగానే చర్యలు

### న్యూ రాజరాజేశ్వరి పేటలో అదుపులోడయేరియా

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

**విజయవాడ,**

తురకపాలెంలో అనారోగ్య సమస్యలు, పలువురి మృతికి గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. అక్కడి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామని.. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వంద పడకల ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. డయేరియాపై ఏపీ ప్రభుత్వ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో ప్రస్తుతం డయేరియా పరిస్థితి అదుపులో ఉందని చెప్పుకొచ్చారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర పర్యటించారు. మెడికల్ క్యాంపులో రోగులతో మంత్రులు సత్యకుమార్, నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడారు. అనంతరం మీడియాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. తాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ వాటర్‌ను పరీక్షలకు పంపామని వెల్లడించారు. నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా తాగునీటి సరఫరా నిలిపి వేశామని చెప్పుకొచ్చారు. బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లతో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలతో కూడా మాట్లాడి ప్రస్తుత పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చామని తెలిపారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో 141 మంది డయేరియా (ఉశససర।శ ఈశ।) బారిన పడ్డారని చెప్పుకొచ్చారు. డయేరియా బారిన పడ్డా అందరికీ చికిత్స చేశామని.. ఇప్పుడు 68 మందికి చికిత్స జరుగుతోందని తెలిపారు మంత్రి సత్యకుమార్ యాదవ్. డయేరియా వల్ల ఎవరూ చనిపోలేదని.. వదంతలు నమ్మొద్దని పేర్కొన్నారు. డయేరియా వచ్చిన వారు పలు రకాల కారణాలు చెబుతున్నారని తెలిపారు. పానీపూరీ తిన్నారని, నీళ్ల అని, వంకాయ, ఎండుచేప కూర తినడం వల్ల డయేరియా వచ్చిందని వారు అంటు-న్నారని చెప్పుకొచ్చారు. ఈ రిపోర్టులో కూడా నెగిటివ్ వచ్చిందని.. రెండో విడుత కూడా ల్యాబ్‌కు పంపామని వెల్లడించారు. బుడమేరు ప్రాంతం కాబట్టి.. భూగర్భ జలాలు కలుషితం అయ్యాయనే కోణంలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. డయేరియా ప్రబలిన వెంటనే అధికారులు వేగంగా స్పందించారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించారని అన్నారు. మంత్రులు నారాయణ, సత్యకుమార్‌లు ఇక్కడకు వచ్చి ప్రజలతో మాట్లాడారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఇక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, తాను ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు

### ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అమలుచేసి చూపాం

### పురపాలక శాఖమంత్రి నారాయాణ వెల్లడి

**విజయవాడ,**

సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేసేశామని మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లను సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ భారత్‌కు అనుగుణంగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఏర్పా-టైందని తెలిపారు. స్వచ్ఛమైన తాగు నీరు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రజలకు ఎంతో కీలకమైందని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇప్పటికే సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేశామన్నారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను ఏడాదిలోగా తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని వెల్లడించారు. ఇప్పటివరకూ 81 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు- చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్ అక్టోబర్ రెండో తేదీకి ముందుగానే 85 లక్షల టన్నుల వేస్ట్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీ-ల్లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. రాష్ట్రంలో 10 వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు-చేయాలని 2014లో నిర్ణయించినట్లు- గుర్తుచేశారు. ఇప్పటికే ఉన్న రెండు ఎ÷-లాంట్లకు అదనంగా త్వరలో కొత్తగా ఆరు ఎ÷-లాంట్ల నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని వివరించారు. ఈ ఎ÷-లాంట్లు-అందుబాటు-లోకి వస్తే ప్రతి రోజూ వచ్చే 7000 టన్నుల చెత్తలో 6500 టన్నుల చెత్త విద్యుత్‌గా మారిపోతుందన్నారు. అదే జరిగితే దేశంలోనే ఏపీ నెంబర్ వన్ అవుతుందని చెప్పుకొచ్చారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటి నుంచి వచ్చే నీటిని ట్రీ-ట్‌మెంట్ ఎ÷-లాంట్ల ద్వారా ట్రీ-ట్ చేసి బయటకు పంపిస్తామన్నారు. మున్సిపాలిటీ-లు, పంచాయతీల్లో డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు- పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ 100 శాతం స్వచ్ఛమైన తాగు నీరు కుళాయిల ద్వారా అందిస్తామని ప్రకటించారు. కార్పొరేషన్ బోర్డు చైర్మన్, డైరెక్టర్లు, అధికారులతో కలిసి స్వచ్ఛ ఏపీ దిశగా పని చేస్తారని కోరుకుంటు-న్నట్లు- నారాయణ చెప్పారు.

# అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తిరుపతి

### టూరిజం పాలసీపై ఇన్వెస్టర్ మీట్‌లో మంత్రి దుర్గేశ్

**తిరుపతి,**

తిరుపతిని యాంకర్ హబ్‌గా చేసి జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా శుక్రవారం తిరుపతిలోని తాజ్ హోటల్‌లో మంత్రి దుర్గేష్ అధ్యక్షతన రీజనల్ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న పర్యాటక రంగ అభివృద్ధి, పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక భూ కేటాయింపుల విధానం, పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు- పర్యాటకంగా తిరుపతిలో ఉన్న అవకాశాలను తెలియజేశారు. ఇన్వెస్టర్స్, హోమ్ స్టే ఆపరేటర్స్‌తో మంత్రి ప్రత్యేకంగా చర్చలు జరిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే దాదాపు రూ.12,000 కోట్లు- పర్యాటక పెట్టుబడులు సాధించామంటే ఇన్వెస్టర్లలో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో జగదీప్ ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ,**

మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించడం ఇదే తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం.. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోయారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయత్నించినట్లు- చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేకపోతున్నట్లు- వెల్లడించారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో జూలై 21 రాజీనామా తర్వాత అదృశ్యమైన ధన్‌ఖడ్.. ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమానికి హాజరై తనపై వస్తున్న వార్తలకు చెక్ పెట్టారు. ప్రమాణ స్వీకరం కార్యక్రమంలో మరో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పక్కనే కూర్చుని సంభాషిస్తూ కనిపించారు. ఎంతో ఉల్లాసంగానూ ఉన్నారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు. అయితే, నోట్ల కట్టల కేసుకు సంబంధించిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అభిశంసన వ్యవహారంలో కేంద్రంతో విభేదాలు రావడం వల్లే ఆయన వైదొలిగినట్లు- విపక్షాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పదవిని వీడిన తర్వాత తొలిసారి ధన్‌ఖడ్ బయట కనిపించారు.

# జంట జలాశయాలకు మరోమారు వరద

### దిగువకు నీటి విడుదలతో మూసీ ఉరకలు

### పరివాహక ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

**హైదరాబాద్,**

తెలంగాణతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు మరోమారు భారీగా వరద నీరు చేరుకుంది. అలాగే మూసీకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు జీహెచ్‌ఎంసీ అధికారులు. జంట జలాశయాల గేట్లు-ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసీ. జియాగూడ, పురానాపూల్, చాదర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది మూసీ. ఈ క్రమంలో జియాగూడ, పురానాపుల్ వద్ద ఆలయాలు, ధోబీ ఘాట్లు- నీట మునిగాయి. భారీగా వరద నీరు చేరడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డు మార్గం మూసివేశారు. అలాగే, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. భారీగా వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎనిమిది గేట్లు- ఎత్తివేశారు. జంట జలాశయాల నుంచి 8,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 5, 215 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 2800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 5500 క్యూసెక్కులకు చేరింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 2300 క్యూసెక్కులకు చేరింది.

# ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం

**హైదరాబాద్,**

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ ఆడేనా?

ఆసియా కప్ లో శుభారంభం చేసిన టీమిండియా ఇప్పుడు పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. రెండు దేశాలకు ఇది ప్రతిష్టాత్మకమైన మ్యాచ్. కాబట్టి, రెండు జట్లు గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్నాయి. అందువల్ల, రెండు జట్లు బలమైన జట్లతో మైదానంలోకి దిగనున్నాయి. ఇదిలా ఉండగా, టీమిండియా గురించి మాట్లాడితే, యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్‌కు పాకిస్తాన్‌తో జరిగే జట్టులో చోటు దక్కడం సందేహమేనని సంజయ్ మంజ్రేకర్ అన్నారు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో యూఏఈ జట్టు కేవలం 57 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంత తక్కువ స్కోరుకే జట్టును ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కుల్దీప్ 2.1 ఓవర్లలో కేవలం 7 పరుగులకు 4 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అయితే, తదుపరి మ్యాచ్‌లో కుల్దీప్‌కు అవకాశం లభించదని సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేశాడు. ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తన ఎక్స్ ఖాతాలో 'ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన తర్వాత కుల్దీప్ యాదవ్ తదుపరి మ్యాచ్ ఆడకపోవచ్చు' అని రాసుకొచ్చాడు. ఇంత మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ, కుల్దీప్ తదుపరి మ్యాచ్‌లో అవకాశం రాకపోవచ్చు అని మంజ్రేకర్



ఎందుకు అన్నాడోనని మీరందరూ ఆలోచిస్తుండవచ్చు. కానీ సమాధానం ఏమిటంటే, మంజ్రేకర్ ఈ పోస్ట్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్‌ను ఎగతాళి చేస్తూ షేర్ చేశాడన్నమాట. నిజానికి, మంజ్రేకర్ ప్రకటన వెనుక కారణం టీం ఇండియాలో కుల్దీప్ కెరీర్. కుల్దీప్ 2017 లో టీం ఇండియా తరపున అరంగేట్రం చేశాడు. కానీ, అప్పటి నుంచి చాలాసార్లు జట్టు నుంచి తొలగించారు. చాలా సందర్భాలలో, అతని మంచి ప్రదర్శన ఉన్నప్పటికీ, అతను ప్లేయింగ్ 11 నుంచి లేదా జట్టు నుంచి తొలగించారు. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో అతని ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది. 2019 లో, ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్ట్‌లో 5 వికెట్లు పడగొట్టినప్పటికీ, అతన్ని



తొలగించారు. ఆ తర్వాత 2021 లో, అతనికి 1 టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఆ తర్వాత డిసెంబర్ 2022 లో, అతనికి మళ్ళీ ఆడే అవకాశం లభించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో కుల్దీప్ మళ్ళీ 5 వికెట్లు పడగొట్టాడు. అయినప్పటికీ, అతన్ని తొలగించారు. 2024లో నేరుగా జట్టులోకి తిరిగి వచ్చిన కుల్దీప్, గత సంవత్సరం మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ ఆస్ట్రేలియా పర్యటన, ఆ తరువాత ఇంగ్లాండ్ పర్యటనలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. అదేవిధంగా, గత సంవత్సరం జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో, అతనికి గ్రూప్ దశ మ్యాచ్‌లలో ఆడే అవకాశం రాలేదు. సూపర్-4 రౌండ్‌లో ఆడే అవకాశం వచ్చినప్పుడు అతను అద్భుతంగా రాణించాడు. దీని కారణంగా, అతని మంచి ప్రదర్శన తర్వాత టీం ఇండియా మేనేజ్‌మెంట్ చాలాసార్లు కుల్దీప్‌ను జట్టు నుంచి తప్పించడానికి ప్రయత్నించింది. అందుకే మంజ్రేకర్ అలాంటి పోస్ట్‌ను షేర్ చేశాడు.

## షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు

భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌కి ముందు పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఈ నెల 14న అంటే ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. ఈ క్రమంలో ఓ టీవీ షోలో పాల్గొన్న అఫ్రిదీ టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కొంతమంది టీమిండియా క్రికెటర్లు తాము భారతీయులం అని నిరూపించుకునేందుకు ఆరాట పడుతున్నారని అన్నాడు. అలాగే పాకిస్తాన్‌తో భారత్ క్రికెటర్ ఆడేందుకు వేదికలు, టోర్నమెంట్లు అంటూ భారత్ సాకులు




చెబుతోందని విమర్శించారు. ఇలా ద్వంద్వ వైఖరి అవలంభించడం సరికాదని అన్నాడు. ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడొద్దనే డిమాండ్ వ్యక్తం అయినప్పటికీ.. బీసీసీఐ పాక్‌తో మ్యాచ్‌కు




ఓకే చెప్పింది. కానీ, అంతకంటే ముందు రిటైర్డ్ ఆటగాళ్లు పాల్గొన్న లెజెండ్స్ టోర్నీలో మాత్రం భారత మాజీ క్రికెటర్లు పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించారు. లీగ్ దశలో ఒక మ్యాచ్‌లో, అలాగే సెమీ ఫైనల్ మ్యాచ్‌ను పాకిస్తాన్‌తో ఆడాల్సి ఉండగా.. యువరాజ్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా తమకు దేశం ముఖ్యం అంటూ పాకిస్తాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకుంది. దీనిపై ఆ టోర్నీలో పాక్ కెప్టెన్‌గా వ్యవహరించిన అఫ్రిదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడు ఆడని వాళ్లు, ఇప్పుడు ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో ఎలా ఆడతారంటూ ప్రశ్నించాడు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదని, పూర్తిగా పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటమే మానుకోవాలని కూడా అన్నాడు.



## మ్యాథ్యూ హేడెన్ కీలక వ్యాఖ్యలు

క్రికెట్‌లో అత్యంత ప్రతిష్టాత్మక టెస్టు సిరీసుల్లో యాషెస్ ఒకటి. ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టు మ్యాచ్‌ల యాషెస్ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి ఉంటుంది. ఇందులో సెంచరీ చేసినా, ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ల పేరు మార్మోగిపోతుంది. అయితే ఈ నవంబర్ 21న యాషెస్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హేడెన్ హాట్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. రీసెంట్‌గా ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హేడెన్ ఇంగ్లాండ్ జట్టులోని ఓ బ్యాటర్ సెంచరీ చేయకపోతే, తాను 'నగ్నంగా నడుస్తా' అని అన్నాడు. ఈ స్టేట్‌మెంట్ వైరల్‌గా మారింది. దీంతో అతడిని సెంచరీ చేయాలంటూ హేడెన్ కుమార్తె గ్రేస్ హేడెన్ సదరు



బ్యాటర్‌కు విజ్ఞప్తి చేసింది. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ ప్రస్తుతం టెస్టు ఫార్మాట్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ తెందూల్కర్ (15,921 పరుగులు) తర్వాత రెండో స్థానంలో రూట్ ఉన్నాడు. ప్రస్తుతం రూట్ 13543 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక టెస్టు పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. అతడు తొలి స్థానంలోకి వెళ్లాలంటే కావల్సింది ఇంకా 2,400 పరుగులే. ఈ క్రమంలో రానున్న యాషెస్ రూట్‌లో అత్యంత కీలకం కానుంది. అయితే ఆస్ట్రేలియా గడ్డపై రూట్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పటివరకు ఆసీస్‌లో 14 టెస్టులు ఆడితే 35.68 సగటుతో 892 పరుగులే చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క సెంచరీ లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ సవాల్ విసిరాడు. ఒకవేళ యాషెస్‌లో రూట్ ఒక్క సెంచరీ కూడా చేయకపోతే నేను మెల్‌బోర్న్ క్రికెట్ మైదానం చుట్టూ నగ్నంగా నడుస్తా" అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. అయితే హేడెన్ స్టేట్‌మెంట్ తెగ వైరల్ అయ్యింది. దీంతో అతడి కుమార్తె ఈ పోస్ట్‌కు స్పందించింది. ఈ సందర్భంగా రూట్‌కు ఓ రిక్వెస్ట్ చేసింది. 'ప్లీజ్ రూట్. ఒక్క సెంచరీ అయినా బాదు' అని కామెంట్ సెక్షన్‌లో కామెంట్ రాసుకొచ్చింది. తండ్రి అలా బోల్డ్ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో, ప్రత్యర్థి జట్టు బ్యాటర్‌ను కూడా సెంచరీ కొట్టమనే పరిస్థితి గ్రేస్‌కు వచ్చింది. ప్రస్తుతం ఇది క్రీడావర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కాగా, మెల్‌బోర్న్ వేదికగా నాలుగో టెస్టు జరగనుంది. కాగా, ఈ సిరీస్ 1882- 83లో ప్రారంభమైంది. ఇరుదేశాలకు ఈ సిరీస్ ప్రతిష్టాత్మకం. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా ఆసీస్ 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32సార్లు సిరీస్‌లో దక్కించుకుంది. 5 సిరీస్‌లు డ్రా గా ముగిశాయి.



# నెల్లూరు కలెక్టర్‌గా హిమాంశు శుక్లా బాధ్యతలు

## జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ



**నెల్లూరు,**

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ గా హిమాన్షు శుక్లా బాధ్యతలు స్వీకరించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కు విచ్చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ విజయ్ కుమార్ తదితరులు పుష్పగుచ్చారు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికగా, అనంతరం కలెక్టరేట్లోని వారి చాంబర్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హిమాన్షు శుక్లా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హిమాన్షు శుక్లా ను నెల్లూరు జిల్లా కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. అనంతరం తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన పాత్రికేయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం తమ ప్రాణాల్ని అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పేరుమీద ఏర్పడిన నెల్లూరు జిల్లాకు కలెక్టర్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో జిల్లా కలెక్టర్లుగా ఎంతోమంది గొప్పగా పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటు-పడ్డారని, వారి స్ఫూర్తి తో పనిచేసి అభివృద్ధిని కొనసాగిస్తా మన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఇతరుల సమన్వయంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా గణనీయమైన పాత్ర పోషించాలని, ప్రభుత్వం చేసే మంచి పనులను అందరికీ తెలియజేయాలన్నారు. 2013 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన హిమాన్షు శుక్లా, విశాఖపట్నం అసిస్టెంట్ కలెక్టర్ గా శిక్షణ పూర్తి చేసుకుని మొదటి పోస్టింగ్ తిరుపతి సబ్ కలెక్టర్ గా పనిచేశానని, అనంతరం టూరిజం డైరెక్టర్ గా, హ్యాండ్లూమ్స్ టెక్స్‌టైల్ మేనేజింగ్ డైరెక్టర్ గా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్ గా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గా పనిచేశానన్నారు. అనంతరం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా పనిచేస్తూ నెల్లూరు జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టానని వివరించారు.

# గుంటూరు కలెక్టర్‌గా తమీమ్ బాధ్యతలు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**గుంటూరు**

శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా ఏ. తమీమ్ అన్సారియా ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించారు . ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో తమీమ్ అన్సారియ గుంటూరు జిల్లా కలెక్టర్ గా నియమింపబడ్డారు .జిల్లా కలెక్టర్ ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించి ,సమర్థవంతంగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు .అదేవిధంగా ఎక్కువ ఫీల్డ్ విజిట్స్ కు ప్రయారిటీ- ఇచ్చి ఫీల్డ్ కు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని అర్థం చేసుకొని సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తానన్నారు .ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటు-లో ఉంటానన్నారు . అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రజలకు అందేలా ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు వేగవంతంగా పూర్తిచేయడం జిల్లా స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ఎ÷-లాన్ ప్రకారం జిడిపిని పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ చేపట్టటం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, మీడియా ప్రతినిధులు మీ అందరి సలహా సహకారంతో కలిసేటట్టు-గా పనిచేసే గుంటూరు జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి మనస్ఫూర్తిగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ ,జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ కే ఖాజావలి. గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కే శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు, పి డి ఆర్ డి ఏ విజయలక్ష్మి, డిఇఓ ఈ రేణుక, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ, జిల్లా -ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మురళీధర్, డిపిఓ నాగ సాయికుమార్, ఎంఎ÷-లాయిమెంట్ ఆఫీసర్ దుర్గాబాయి, పిడి మెప్మా విజయలక్ష్మి, పి డి ఐ సి డి ఎస్ ప్రసూన, డి డి హార్టికల్చర్ రవీంద్రబాబు, కలెక్టర్ ఉద్యోగుల పాల్గొన్నారు.

# పీపుల్ సెంట్రిక్‌గా ఉండాలి

## టీమ్ వర్క్‌తో పనిచేస్తూ సాగాలి

## అధికారులతో కలెక్టర్ సమీక్ష

**గుంటూరు,**

జిల్లా యంత్రాంగం ప్రజా కేంద్రీకృతంగా (పీపుల్ సెంట్రిక్) గా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ గా శనివారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో తన మనోగతాన్ని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం చక్కటి టీమ్ వర్క్ తో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. టీమ్ వర్క్ తో పనిచేసినపుడు సాధ్యం కానిది లేదని ఆమె అన్నారు. ప్రతి లక్ష్యంను సాధించాలని ఆమె చెప్పారు. ప్రజల కేంద్రీకృతంగా పాలన సాగుతుందని, అధికారులు ప్రజలకు అనునిత్యం అందుబాటు-లో ఉండాలని ఆమె ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇస్తున్న సంగతిని ఆమె గుర్తుచేసారు. పి.జి.ఆర్.ఎస్ లో వచ్చే వినతులలో మన పరిధిలో పరిష్కారం చేయలేనివి వచ్చినపుడు స్పష్టంగా అర్జీదారుకు తెలియజేయాలని ఆమె ఆదేశించారు. కొన్ని సందర్భాల్లో ఎక్కువ సార్లు రీ ఓపెన్ జరుగుతున్నాయని, అటు-వంటి పరిస్థితులు ఉండకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి స్పష్టంగా విచారణ చేసి పరిష్కరించాలని ఆమె అన్నారు. విజన్ ఆంధ్రా కార్యాచరణ ప్రణాళికను అన్ని రంగాలకు తయారు చేయడం జరిగిందని, వాటిని తప్పకుండా సాధించుటకు కృషి చేయాలని ఆమె స్పష్టం చేశారు.

# రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

## కొత్త తరహా నేరాలను సాంకేతికతతో అరికట్టండి

## శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు

## జిల్లాల ఎసపీలతో సిఎం చంద్రబాబు





**అమరావతి,**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్ధేశర చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలమని సీఎం అన్నారు. అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు- ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో ÷-థసైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.’ అని సీఎం చంద్రబాబు అన్నారు. నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా -ల్గ÷కె-మోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి.‘ అని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు- అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటు-ంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి వివరించారు. నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. -టె-క్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో -టె-క్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీ-వీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను -టె-క్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగిదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి. ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘీక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ -క్రై-ం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్ గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... క్రిమినల్స్ కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరుకుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి. ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా, సమన్వయంతో పని చేయండి. తప్పు చేస్తే మాత్రం ఏ పార్టీ వాళ్లను అయినా శిక్షించండి. ఈ విషయంలో రాజీలేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పేదానిలో మంచి ఉంటే పాటించండి. తప్పు ఉంటే చేయమని చెప్పను. మా పార్టీ వాళు చెప్పరు. ఇది కూటమి విధానం అని సీఎం అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది రియాక్ట్ రీచ్, రెస్పాండ్, రిజల్ట్ అనే విధానంలో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# సంక్షేమ పథకాలు పకడ్బందీగా అములు

## జిల్లా కలెక్టర్

## డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల**

రాష్ట్ర ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు పకడ్బందీగా అములు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని,అంతకు ముందు అనంతపురము జిల్లా లో 18 నెలల పాటు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అములు పరిచే సంక్షేమ పథకాలు పకడబందీగా అములు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు కావలసిన ప్రతి సౌకర్యాన్ని చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశాలు హాల్స్, రెవెన్యూ శాఖ పరిధిలో పలు విభాగాలు మరియు సి పి ఓ,కఒఈ, ల్యాండ్ రికార్డ్స్,ఆర్ డి ఓ కార్యాలయాలు,కలెక్టరేట్ ఆవరణలోని పరిసరాలు పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు చూచనలు జారీ చేశారు. అంతకుముందు కలెక్టరేట్ కు చేరుకున్న కలెక్టర్ గారికి జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడు,కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జునరావు,వేదపండితులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ,కొండయ్య కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలసి బొకే లు అందజేశారు.

# పేదల వైద్యం కోసం ప్రభుత్వం కోట్లు వెచ్చింపు

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పార్థసారథి


**నూజివీడు,**

పేదల మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, రాష్ట్రంలో 5కోట్ల ప్రజలకు ఎన్. టి. ఆర్ వైద్యసేవ ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అని మంత్రి పార్థసారథి తెలిపారు. అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో చాట్రాయి మండలంలో 17మంది కుటుంబాలకు గాను సుమారు,రూ,6.99.041లక్షలు, ఆగిరిపల్లి మండలంలో 6గురి కుటు-ంబాలకు రూ,1.95.152లక్షల, ముసునూరు మండలంలో 7గురి కుటు-ంబాలకు రూ,3.15.132లక్షల, నూజివీడు మండలంలో 6గురి కుటుంబాలకు గాను,రూ,3.97.473లక్షల నూజివీడు పట్టణానికి చెందిన 8మంది కుటు-ంబాలకు గాను రూ.5.28.678లక్షల ఇతర ప్రాంతాలకు చెందిన 8మంది రూ.3.14035లక్షల మొత్తం 52మంది కుటు-ంబాలకు గాను సుమారు రూ.24.49.511లక్షల.చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రివర్యులు. బాధిత కుటు-ంభాలు తాము ఒక ప్రవేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బిల్లులు మంజూరు చేయమని మంత్రి అడుగగా తక్షణమే స్పందించి కొన్ని రోజులకే చెక్కులు మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు అందజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు గతంలో వైద్యం చేయించుకొని ఉన్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోవచ్చని అన్నారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు- ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# కొత్తదనంతో వచ్చిన మిరాయ్




హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ సజ్జా 'మిరాయ్'తో సూపర్ యోధాగా యాక్షన్ హంగామా చూపించేందుకు సిద్ధమయ్యాడు. 'ఈగల్' తర్వాత కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రమిది. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటించడం టీజర్, -ట్రైలర్లు అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టు-కోవడం.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి.సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్నుపడుతుంది. అతను తనకున్న తంత్ర శక్తులతో ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఎనిమిది మహిమాన్విత గ్రంథాల్ని.. దానికి రక్షణగా ఉన్న యోధుల్ని తుద ముట్టించి హస్తగతం చేసుకుంటాడు. అయితే అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక. మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? మహావీర్ లామా నుంచి ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును తప్పించేందుకు అతనేం చేశాడు? ఇందుకు అతనికి రాముడు సృష్టించిన మిరాయ్ అస్త్రం ఎందుకు అవసరమైంది? చివరికి యుద్ధంలో ఎవరు గెలిచారు? అన్న అంశాలే కథగా చిత్రం తెరకెక్కింది. తొమ్మిది మహిమాన్విత గ్రంథాల సాయంతో అమరత్వాన్ని పొంది, తాను కోరుకున్నట్లు-గా సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనుకునే ఓ దుష్టశక్తికి.. ఆ వినాశాన్ని అడ్డుకునేందుకు దైవ సంకల్పంతో పుట్టిన ఓ సామాన్య మానవుడికి మధ్య జరిగిన సంగ్రామమే క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. కథను త్రేతాయుగంలోని శ్రీరాముడి నేపథ్యంతో ముడిపెట్టిన తీరు.. ఆయన కోదండాన్ని మిరాయ్ అస్త్రంలా సినిమాలో వినియోగించుకున్న విధానం.. ఈ మొత్తాన్ని తల్లి సెంటిమెంట్‌తో ముడివేసిన తీరు.. ఇలా అన్నీ ఇటు పిల్లల్ని అటు పెద్దల్ని థ్రిల్ చేసేలా ఉంటాయి. ఓ కొత్త సినిమాటిక్ అనుభూతిని అందిస్తాయి. ( తెచ్చి.. వాళ్ల లక్ష్యాల్ని.. వారివల్ల కథలో సంఘర్షణ ఎలా పుట్టనుందన్నది రుచి చూపించారు.







# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

## నటి మాళవికా మోహనన్ వెల్లడి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ- మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది.



# దెయ్యం బ్యాక్ డ్రాప్‌లో మరో మూవీ




రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునే వాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. అందులోకి అడుగు పెట్టాక రేడియో నుంచి ఓ వాయిస్ వినిపిస్తుంది. అది దెయ్యంలా మారిన వేదవతి వాయిస్ అని ఆ తర్వాత తెలుస్తుంది. సువర్ణమాయలోకి అడుగు పెట్టిన 11 మందిలో ఎవ్వరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. చెప్పినట్టుగానే వెంటనే ఆ బృందంలో ముగ్గురు చనిపోతారు. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లినవాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ. హారర్‌తో పాటు-, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో రాసుకున్న కథ ఇది. ప్రథమార్ధంలో దెయ్యాన్ని చూపిస్తూ భయపెట్టేందుకు.. ద్వితీయార్ధంలో ఆ దెయ్యం వెనకున్న కథని చెబుతూ థ్రిల్‌ని పంచేందుకు ప్రయత్నిస్తుందీ సినిమా. భయపెట్టడం వరకూ ఫర్వాలేదనిపిస్తుంది కానీ, ద్వితీయార్థంలో థ్రిల్లింగ్ అనుభూతి కాస్త తగ్గింది. అయితే, థియేటర్‌లో ఉన్నంతసేపూ ఆ కథలో చోటు-చేసుకునే మలుపులు ఆసక్తిని రేకెత్తిస్తాయి. సినిమాలో చాలా చోట్ల లాజిక్‌ని పక్కనపెట్టి భయపెట్టే ప్రయత్నం కనిపిస్తుంది.సువర్ణమాయ రేడియో స్టేషన్‌లోకి అడుగుపెట్టాకే అసలు కథ మొదలవుతుంది. అక్కడ వేదవతి వాయిస్ వినిపించడంతో కథలో హారర్ కోణం వెలుగులోకి వస్తుంది. రైల్‌లో ఉన్న ఇద్దరు పైలట్లని చంపడం, ఆ తర్వాత నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌పై నుంచి ఒకరిని కిందకి పడేసి చంపే సన్నివేశాలు కథలోని అసలు సిసలు హారర్ నేపథ్యాన్ని పరిచయం చేస్తుంది.



# సోషల్ మీడియాకు దూరంగా అనుష్క

చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు- ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు- తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషతీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు- కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది.



# మృతుని కుటుంబాన్ని పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



**భువనగిరి సెప్టెంబర్ 13 అక్షరకలం:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్క అశోక్ సోదరుడు బాత్క నవీన్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, మృతుని కుటుంబాన్ని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు.ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగం పాండు, మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు,మాజీ ఎంపీపీ అతీకం లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి, అనాజిపురం మాజీ సర్పంచ్ అశో నాయకులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్మారకస్థూపం ఆవిష్కరణ





**నకిరేకల్, 13 సెప్టెంబర్ 2025 ( అక్షర కలం ):**

శాలిగౌరారం మండలం వల్లాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు సొంత నిధులతో నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేడు మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానా రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ తదితర ప్రజాప్రతినిదులతో కలసి నాయకులు, అభిమానుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద

**సూర్యాపేట : సెప్టెంబర్ 13 (అక్షర కలం ):**

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన లోక్ అదాలత్ కు హాజరైన ప్రజలకు లయన్స్ ఇంటర్నేషనల్ 320ఈ రీజియన్ 5 ఆధ్వర్యంలో గుడిపూడి వెంకటేశ్వరరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా గత 23 రోజులుగా అల్పాహార పంపిణీ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఫర్హీన్ కౌసర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్,అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమత, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బి. వెంకటరమణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మిర్యాల సుధాకర్, మాజీ



ఎమ్మెల్యే,లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ ఆర్సీ కొండా సంతోష్, సెక్రెటరీ గుండా లక్ష్మయ్య, జిఎంటి కోఆర్డినేటర్ గుడిపూరి వెంకటేశ్వర్ల రావు, పెండెం చంద్రశేఖర్, నూకల వెంకటరెడ్డి, పటేల్ నరసింహారెడ్డి, యామ రామ్మూర్తి, ఈగ దయాకర్ గుప్త,చీకూరి కృష్ణ, బొమ్మగాని శ్రీనివాస్, హరి, మిర్యాల రామ్మూర్తి, సతీష్ పాల్గొన్నారు.

# రామాయంపేట పట్టణం సుందరీకరణ.. పనులు వేగవంతం..







## - టై బజార్ వేలం రద్దు..

## - ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

## వ్యాపారులు..

**మెదక్, సెప్టెంబర్13( అక్షర కలం )**

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆదేశాల మేరకు కీలక నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల్లో ఆనందాన్ని నింపుతున్నారు. రామాయంపేట పట్టణంలో కూరగాయల మార్కెట్ టై బజార్ వసూల్ వేలం ను రద్దు చేసిన నిర్ణయంపై రైతులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఇక పట్టణ సుందరీకరణలో భాగంగా ు సంగారెడ్డి నుంచి వెలుకతుర్తి వెళ్లే 765 డీజి ప్రధాన రహదారిపై, అలాగే సిద్దిపేట వెళ్లే రహదారి డివైడర్ మధ్యన బటర్‌ఫ్లై లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది.దాదాపు ఒక కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ పనులకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు అధ్యక్షత వహించారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రామాయంపేటలో జరుగుతున్న సుందరీకరణ పనులు పూర్తయితే పట్టణం మరింత అందంగా మారనుందని రామాయంపేట పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సరాపు యాదగిరి.రమేష్ రెడ్డి. విప్లవ కుమార్. పిట్ల ప్రకాష్.మాజీ కౌన్సిలర్లు సుందర్ సింగ్. దానికి స్వామి. చింతల స్వామి. తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోతులు బాబోయ్ కోతులు....

## - కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలి...

## - కోతుల బెడద వల్ల వ్యవసాయ రంగానికి రక్షణ లేకుండా పోయింది...

## - రోడ్లపైకి వెళ్ళుటకు జంకుతున్న ప్రజలు...

## - పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్న విద్యార్థులు...



**కొల్చారం, సెప్టెంబర్ 13( అక్షర కలం):-**

కొల్చారం మండల వ్యాప్తంగా కోతులు జనవాసాలలోకి గుంపులు, గుంపులుగా ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. ఆకలితో అలమటిస్తూ,అడవులను వదిలేసి గ్రామాల్లో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. కోతుల దాడులలో గాయపడిన వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో ఇంటి తలుపులు వేయడం మర్చిపోతే ఇక అంతే సంగతులు కోతులు ఇంట్లోకి ప్రవేశించి వంట సామాగ్రి, దుస్తులు,ఆహార పదార్థాలు చిందర-వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. తమ అవసరాల కోసం ప్రజలు రోడ్లపైకి వెళ్లడానికి జంకుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్నారు. వసతి గృహాలలో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు కోతుల బారినపడి గాయాలైన సందర్భాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడద వల్ల మండల వ్యాప్తంగా రైతాంగానికి, వ్యవసాయ రంగానికి రక్షణ లేకుండా పోయింది. కోతులు ఆగం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి రక్షించాలని కొల్చారం మండలం వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి.. జిల్లా విద్యాధికారి సత్యనారాయణ



**వలిగొండ సెప్టెంబర్ 13 అక్షరకలం**

:క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని,జిల్లా విద్యాధికారి సత్యనారాయణ (డీఈఓ) అన్నారు.శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ 69వ జిల్లా స్థాయి అండర్ 14 బాల బాలికల కబడ్డీ పోటీలను గ్రామానికి చెందిన బుగ్గ వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ప్రారంభించారు.జిల్లాలోని 17 మండలల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు అన్ని క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలన్నారు.క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు.ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు.గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించి రాష్ట్రస్థాయిలో జరగబోయే కబడ్డీ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఏంఈఓ భాస్కర్,ఎస్ఐ యుగేందర్ గౌడ్,మాజీ సర్పంచిలు కొమ్మడి లక్ష్మారెడ్డి,జక్క వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మాధవి,గ్రామపాలనాధికారి సంధ్యారాణి,పంచాయతీ కార్యదర్శి సైదులు,వైద్య సిబ్బంది,గ్రామస్థులు,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి



**వలిగొండ సెప్టెంబర్ 13 అక్షరకలం**

:ఈ నెల 16,17న జిల్లా వ్యాప్తంగా 15 కేంద్రాలలో నిర్వహించనున్న,వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని,సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు.శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16,17 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా 15 కేంద్రాలలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆనాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వారి స్తూపాల వద్ద నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను కలుస్తామని, ఆనాటి పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకుపోవడానికి, సిపిఎం పార్టీ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం ఆనవాయితి నిర్వహిస్తుందన్నారు.ఈ పోరాటానికి ఏమాత్రం సంబంధంలేని బిజెపి దాని అనుబంధ సంస్థలు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ ముస్లింల మధ్య తగాదాగా చిత్రీకరించేందుకు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుందని,ప్రజల్లో మత ఉద్రేకాన్ని సృష్టించి తమ ఎజెండాను అమలు చేసుకునేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రజలందరూ మతోన్మాద భావజాలంతో ముందుకు వస్తున్న బిజెపి తప్పుడు ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సభల్లో ప్రజలందరూ కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,కందడి సత్తిరెడ్డి,మెరుగు వెంకటేశం, కర్ణకంటి యాదయ్య,దుబ్బ లింగం,కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య, బూడిద మణెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది.





**నల్లగొండ, సెప్టెంబర్ 13 (అక్షర కలం )**

జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ వారి ఆధ్వర్యం లో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 13 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లోక్ అదాలత్ లో 71 – సివిలు, 15921 – క్రిమినలు, 96 – మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 50 – బాంక్ కేసులు, 73 – సైబర్ క్రైమ్ కేసులు, 35 %–% ట్రాన్స్కో, 10446 – ట్రాఫిక్ చాలాన్ కేసులు, మొత్తం %–% 26692 (పెండింగ్ మరియు ప్రి-లిటిగేషన్) కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ.5,00,95,000/– నష్టపరిహారం ఇప్పించగ, రూ. 3283184/– బాంక్ కేసులలో రుణపరిహారం ఇప్పించడము మరియు సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ. 451245/– యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో గౌరవ జిల్లా జడ్జి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ శ్రీ ఎం. నాగరాజు గారు, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి శ్రీ పి.పురుషోత్తం రావు గారు మరియు ఇతర న్యాయమూర్తులు మరియు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కట్ట అనంత రెడ్డి గారు, మంద నగేష్, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు..

# కాంగ్రేస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ లో చేరికలు.

**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉరుమడ్ల గ్రామంలో నల్గొండ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఇన్చార్జి కంచర్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో చింతల సైదమ్మ, కురుపటి లింగయ్య,కురుపాటి రామచంద్రం, ఇరుగు నరేష్,మట్టిపల్లి అంజయ్య, జన పాల లింగస్వామి ,కోరబోయిన స్వామి ఉన్నారు. ఈ సందర్భంగా కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం వల్లనే బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది



# డబ్బులు వసూలు చేశారు... శవాన్ని చేతిలో పెట్టారు

## – మా ప్రమేయం లేకుండా అంబులెన్స్ లో తరలించి.. మాపైనే నిందలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

– ఖమ్మం: మా అబ్బాయి జరుపుల అరవింద్ (13) కి జ్వరం వచ్చిందని నగరంలోని సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తీసుకొస్తే.. సీరియస్ గా ఉందని వైద్యులు చెప్పగానే అడ్మిట్ చేస్తే.. డబ్బులు వసూలు చేసి శవాన్ని ఇచ్చారని బాలుడు తండ్రి జరుపుల రమేశ్ ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు. ఎక్కడికి అని అడిగినా చెప్పకుండా మా గ్రామానికి వెళ్ళే రోడ్డుకి తీసుకెళ్లి మార్గమధ్యలో వారికి సంబందించిన వైద్యులు వచ్చి బాబుకి ఉన్న వెంటిలేటర్ తీసి మీ బాబు ఎప్పుడో చనిపోయాడని, అక్కడే చెబితే గొడవ చేస్తారని మమ్మల్ని పంపారని చెప్పారన్నారు. ఇక బాబు వెంటిలేటర్ తీయమని చెప్పారని, దాంతో మాకు గుండె ఆగే అంత బాధలో చేసేది లేక కన్నీరుమున్నీరు అయి ఇంటికి తీసుకెళ్లామని ఆవేదన వ్యక్తం చేశారు. చేర్పించే ముందు రూ. లక్ష కడితే.. రెండు రోజుల్లో రికవరీ చేస్తామని చెప్పి మోసం చేసి ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు కోసం అన్ని విధాలుగా నమ్మకం పెట్టుకున్నారని, ఎంతో నమ్మకంతో సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తీసుకొస్తే మా బాబుని రక్షించకుండా కేవలం డబ్బుకోసమే అన్నట్లుగా వ్యవహరించారని, ఇలాంటి దుస్థితి మరెవరికి రావొద్దని ఇటువంటి మోసపూరిత వైద్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వేడుకున్నారు. ఈ సమావేశంలో తల్లి ఆదిలక్ష్మి తో పాటు చందూలాల్, కోటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్.రవి, కిషన్ నాయక్, సిరి, బాలాజీ పాల్గొన్నారు.




# ప్రభుత్వం ఇచ్చిన రెగ్యులరైజేషన్ హామీని అమలు చేయాలని.. కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆవేదన..

**నల్లగొండ, సెప్టెంబర్ 13 (అక్షర కలం):**

సమగ్ర శిక్షా లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నఉద్యోగులు శనివారం సీఎం ప్రామిస్ డే కార్యక్రమంను చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ కాంట్రాక్టు ఉద్యోగులకు జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యానాల శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన రెగ్యులరైజేషన్ హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఉద్యోగి సోమిరెడ్డి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య పాల్పడటం బాధాకరమన్నారు.ప్రభుత్వం వెంటనే సోమిరెడ్డి కుటుంబాన్ని ఆదుకొని వారి కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.ఉద్యోగిరాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ,బొమ్మగోని రాజు లు మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షాలో అంకిత భావంతో పనిచేస్తున్న,ఒప్పంద ఉద్యోగులు గా,భావితరానికి బంగారు బాటలు వేసేది విద్యా శాఖలో పనిచేస్తున్న మాకు,కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటునామిని ఆవేదన వ్యక్తం చేశారు.విధుల్లో ఉండి



మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.విద్యాశాఖలోని సమగ్ర శిక్షా రాష్ట్రంలోని విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.సమగ్ర శిక్షాలోనీ ఉద్యోగులు రోస్టర్, మెరిట్,రూల్ ఆఫ్ రిజర్వేషన్, వ్రాత పరీక్షా ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్,కమిటీద్వారాఇంటర్వ్యూలలోప్రతిభ ఆధారంగా ఎంపికై,వివిధ స్థాయిలలో ఉన్నామనీ తెలిపారు.జిల్లా స్థాయిలో ఏపీఓ,మండల స్థాయి లో ఎం ఐఎస్, కాంప్లెక్స్ స్థాయిలో సిఆర్పి,పాఠశాల స్థాయిలో ఏ ఆర్ టి,జేఈటి,కేజీబీవీ,యు ఆర్ ఎస్,పి జి ఓ ఆర్ టి ఎస్,లు గా వివిధహోదాలలోగత18సంవ త్సరాలుగా,జిల్లావ్యాప్తంగా111మంది ఉద్యోగులం,పాఠశాల విద్య అభివృద్ధి కోసం,మా నైపుణ్యాలు, కృషిని సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. శ్రమకు తగ్గ ఫలితం లేకపోవడంతో ఆర్థికంగా వెనుకబడి, కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులతో సతమతమవుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి,పే స్కేల్ అమలుచెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ విద్యాశాఖ నియమకాలలో వెయిటేజ్ కల్పించి,సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి రీ–ఎంగేజ్ విధానాన్ని రద్దుచేయలన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్,వెంకటకృష్ణ,బంటు వెంకటేశ్వర్లు, మంగ నిరంజన్,బొమ్మరగోనిసైదులు,సందీప్,నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి....

**నల్లగొండ,సెప్టెంబర్, 13 (అక్షర కలం )**

గత నాలుగు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం. కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడంతో కాంట్రాక్ట్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందుల్లో ఏమి చెయ్యలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారనిమీడియాతో మాట్లాడి ఆవేదన వ్యక్తం వ్యక్తపరిచిన కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల సంఘాలు... కుటుంబ పోషణ భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డ సోమిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని,కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించాలని అదేవిధంగా ప్రభుత్వం తక్షణమే ప్రతినెలా కాంట్రాక్టు ఉద్యోగస్తులకు జీతాలు చెల్లించాలచాలా సంక్షోభ పరిస్థితుల్లో ఉన్నామని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# గణేష్ చందా ఇవ్వలేదని కుటుంబం బహిష్కరణ.

## ఘటనపై మానవ హక్కుల కమీషన్ కు ఫిర్యాదు.

గణేశ్ చందా ఇవ్వలేదని కుటుంబాన్ని బహిష్కరించిన ఘటనపై నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఇన్ పవర్ మెంట్ సోషల్ జస్టిస్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.గణేశ్ ఉత్సవానికి చందా ఇవ్వలేదని ఒక కుటుంబాన్ని సామాజికంగా ఒత్తిడి చేసి, బహిష్కరించడం తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనేనని ఎన్ ఎఫ్ పి ఈ ఎస్ జె తీవ్రంగా ఖండించింది.వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకునే హక్కును గౌరవించాల్సిన సమాజంలో ఇటువంటి వేధింపులు అసహ్యకరమైనవి.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా రాష్ట్ర మానవ హక్కుల
కమిషన్‌కు ఫిర్యాదు పై తగిన చర్యలు తీసుకోవాలని కోరింది.

## ప్రధానంగా సూచించిన విషయాలు విషయాలు...

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తికి జీవించే హక్కు,వ్యక్తిగత స్వేచ్ఛ హామీ ఇవ్వబడిందిబీసామాజిక ఒత్తిడితో లేదా బలవంతంగా చందాలు వసూలు చేయడం ఈ హక్కుకు విరుద్ధం.ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం అభిప్రాయ స్వేచ్ఛకు, ఆర్టికల్ 19(1)(సి) ప్రకారం సంఘంగా ఉండే హక్కుకు భంగం కలిగించేలా ఒత్తిడిని ప్రయోగించడం చట్టవిరుద్ధం.భారత శిక్షాస్మృతి బి ఎన్ ఎస్ లోని సెక్షన్ 351(క్రిమినల్ ఇంటిమిడేషన్%–%బెదిరింపు), ప్రకారం బెదిరింపులు,మానసిక హింసకు శిక్షలున్నాయి.వీటిని ఆధారంగా తీసుకుని బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి.రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చట్టం,1993 ప్రకారం మానవ హక్కుల ఉల్లంఘనపై విచారణ చేసి,బాధితులకు తక్షణ న్యాయం అందించాల్సిన బాధ్యత ఉంది.సామాజికంగా ఒత్తిడి చేయడం, బహిష్కరించడం ద్వారా సమానత్వాన్ని కాపాడాల్సిన రాజ్యాంగ లక్ష్యానికి విఘాతం కలిగింది.అందువల్ల ప్రభుత్వ చర్యలు తప్పనిసరి.

## సిఫార్సులు..

బి ఎన్ ఎస్ సెక్షన్‌లు 351 ప్రకారం కేసు నమోదు చేసి బాధితులకు రక్షణ కల్పించాలి ఇటువంటి ఘటనలపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేయాలి. గ్రామ,మండల,జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించి,చట్టపరమైన హక్కులపై ప్రజలకు విద్య ను అందించాలి. బాధితులకు తక్షణంగా పోలీసు రక్షణ కల్పించి,వేధింపులను నిలువరించాలి. బలవంతపు చందాల వసూళ్లపై నియంత్రణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కును కాపాడేందుకు, న్యాయసమ్మతమైన చర్యలు చేపట్టాలని నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఏం పవర్ మెంట్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, మానవ హక్కుల కమిషన్‌ను కోరింది.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ సహాయాన్ని అందించాల్సిన అవసరం ఉంది.



**నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్మెంట్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్.**
**కంచర్ల నిశాంత్ కుమార్ సాగర్.**
**తెలంగాణ హైకోర్టు అడ్వకేట్.**
**సెల్ నెంబర్.8099030375.**

## జీతాలు వెంటనే విడుదల చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్




**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

దుమ్ముగూడెం మండలంలో పెద్దర్లగూడెం నారాయణరావుపేట డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న పాల్గొని మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకి పదినెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని గతంలో ఇచ్చిన జీతాలను పాత పద్ధతిలో అమలు చేయాలని వర్కర్ల కుటుంబంలో మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వర్కర్లకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మి వీరస్వామి సత్యం పరమేశు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్.నియోజకవర్గస్థాయి సమావేశం



**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

భద్రాచలంపట్టణం లోని తెలంగాణ టూరిజం హోటల్ లో బి.ఆర్.ఎస్, భద్రాచలం నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు. మండలాల అధ్యక్ష. కార్యదర్శి ల సమావేశం జరిగింది..ఈ సమావేశం లో రావులపల్లి రాంప్రసాద్. మానే రామకృష్ణ. బోదేబోయిన బుచ్చయ్య లు మాట్లాడుతు నియోజకవర్గ వ్యాప్తంగాబి.ఆర్.ఎస్.బలమైన రాజకీయ పార్టీగా ఉందని. గెలిచినా ఎం.ఎల్.ఏ,పార్టీ మారిన పార్టీ చెక్కుచెదరలేదని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ స్థాయి లో గ్రామ కమిటీ లు. వార్డు కమిటీలు వేసి పార్టీ నిర్మాణం చేయాలనీ అన్నారు.ఈ సమావేశం లో సీనియర్ నాయకులు సాగి శ్రీనివాస్ రాజు, మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి, గంప రాంబాబు, దొడ్డి తాత రావు, ఐనవోలు పవన్ కుమార్, కణితి రాముడు, ఎండీ జానీ పాషా, ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణ చందర్ రావు,సోమిడి నరసింహ రావు, సాంబమూర్తి, జానకి ఉన్నారు.

## హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ సమస్యలు పరిష్కరించాలి

**అక్షర కలం/ కారేపల్లి:**

తమ సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్న హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర డిమాండ్ చేశారు. సింగరేణి మండలంలో శాంతినగర్,మేకల తండా ఆశ్రమ పాఠశాలలు,కారేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలల గర్ల్స్ హాస్టల్స్ వద్ద సమ్మె చేస్తున్న సమ్మె కేంద్రాలను కే నరేంద్ర సందర్శించి సమ్మెలో పాల్గొంటున్న హాస్టల్ డైలీవేజ్ వర్కర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా అవుట్సోర్సింగ్ లో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ గా పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ కానీ, టైం స్కేల్ అమలు జరపడం గాని, ఇన్సూరెన్స్ సౌకర్యం గాని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలు ఏమీ లేకుండా గిరిజనులకే ప్రత్యేకమైన చట్టాలు ఉన్నప్పటికీ ఇవేమీ అమలు జరగడంలేదని కనీసం కార్మిక చట్టాల ప్రకారమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం లేదని ఈ కారణంగా ఈ విద్యా సంవత్సరం ఇంతవరకు వేతనాలు చెల్లించలేదని కే నరేంద్ర విమర్శించారు. గత 30 సంవత్సరాలుగా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించే వారిని 2021లో జీవో నెంబర్ 64 తీసుకొని వచ్చి కొత్త పద్ధతిలో




వేతనాలు చెల్లించడం వలన సగానికి సగం వేతనాలు తగ్గిపోతున్నాయని ఇది కార్మికుల పట్ల ప్రభుత్వాల చిన్న చూపుకు శ్రమ దోపిడికి నిదర్శనమని తెలిపారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం సిగ్గుచేయడానికి కే నరేంద్ర విమర్శించారు. ఈ సమ్మె సందర్భంగా ఆయన ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె సందర్భంగా కార్మికులు అడుగుతున్న కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, 2012 జీవో సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, మట్టి ఖర్చుల కింద 50,000 ఇవ్వాలని, గత సమ్మె కాలపు హామీలను అమలు చేయాలని, టైం స్కేలు అమలు చేయాలని డిమాండ్లను విద్యారంగంపై చిత్తశుద్ధి విద్యార్థుల పట్ల ప్రేమ ఉంటే ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కే నరేంద్ర హెచ్చరించారు. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు బొమ్మల అనంత రాములు, నందియా, మాతృ,సారంగి, పద్మ,సరస్వతి, కళావతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# రాజీ మార్గమే రాజ మార్గం..





### రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

### ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

### జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో



ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో



ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసం గడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గురువును సన్మానించి, సహాయం అందజేసిన చిట్యాల లారీ మెకానిక్ లు

**చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)**

తమకు విద్య నేర్పిన గురువు పరిస్థితి తెలుసుకొని శిష్యులు అంతా కలిసి శనివారం ఆయనను సన్మానించారు. అనంతరం 22,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన లారీ మెకానిక్ మేస్త్రి గుమ్మ ప్రసాద్ గతంలో చాలామందికి మెకానిక్ పని నేర్పించి వారికి ఉపాధి కల్పించేలా కృషి చేశారు. మంచి స్థితిలో ఉన్న శిష్యులు తన పరిస్థితిని తెలుసుకొని సన్మానించినందుకు ఆయన ఎంతో సంతోషించారు. ఈ సందర్భంగా గుమ్మి ప్రసాద్ మాట్లాడుతూ తన వద్ద పని నేర్చుకున్న శిష్యులు తనను గుర్తుపెట్టుకుని వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని, తన శిష్యులు భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందాలని వారిని ఆశీర్వదించారు. తను నేర్పిన విద్యను శిష్యులు మరికొంతమందికి నేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బషీర్, బెల్లంకొండ రామకృష్ణ, ఆరుద్ర శ్రీనివాస్, ఆలయ బ్రహ్మయ్య , మహేందర్రెడ్డి, ఎస్ కే ఇబ్రహీం, ఎండి మన్సూర్, ఎస్కే నాగూర్, ఎస్కే కరిముల్లా, ఊట్కూరి బాలకృష్ణ, దర్శనపు సోమయ్య , డివి రావు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ మత్స్యగిరి ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

### ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు



**వలిగొండ సెప్టెంబర్ 13 అక్షరకలం:**

మండల పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆయనకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం ఆశీర్వచనం చేసి ప్రసాదాలు, స్వామి మెమొంటో ను అందజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ,ఆర్ఐ నాగేష్,తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం (ప్రతినిధి)**

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం రోజున నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రాంగణంలో నియెజకవర్గ పరిధిలోని కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూర్, నార్కెట్పల్లి, చిట్యాల మండలాల లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. నియోజకవర్గ మొత్తం 207 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూర్కైన 73 లక్షల 65 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడుతుందని నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తామని , కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అర్హులందరికీ అన్ని పథకాలను అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ముఖ్యమంత్రి సహాయనిది లబ్ధిదారులు, ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా బచ్చు శ్రీనివాస్

**వలిగొండ సెప్టెంబర్ 13 అక్షరకలం:**



మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బచ్చు శ్రీనివాస్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని,అవకాశాన్ని కల్పించిన శివాజీ యువజన సంఘం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కమిటీ గౌరవ అధ్యక్షులుగా మైసొల్ల రాంనర్సు,ప్రధాన కార్యదర్శులుగా మైసొల్ల శ్రీకాంత్,రేగురి అమరేందర్, కుంబం వెంకట రమణారెడ్డి,కోశాధికారిగా మాటూరి కృష్ణ,పాతకోట నరేష్,ఉపాధ్యక్షులుగా కూర వెంకటేష్,శ్రీకాంత్,దంతూరి అరుణ్ కుమార్,కీర్తి వెంకటేష్, మైసొల్ల ప్రవీణ్ లను ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్,అప్పిశెట్టి సంతోష్,గంగాధరి దయాకర్,పిట్టల ఋషి కేశవులు,మైసొల్ల రమేష్,మైసొల్ల మత్స్యగిరి,నీరుడు కృష్ణప్రసాద్,డోగిపర్తి సంతోష్, బుంగమట్ల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 232 కోట్ల రూపాయలతో పోలీసు అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .





**నల్లగొండ, సెప్టెంబర్ 13 (అక్షర కలం ):**

శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్మించిన ఏ ఆర్ డి ఎస్ పి రెసిడెన్సి క్వార్టర్స్ , సీఐ,ఎస్ఐ క్వార్టర్లను, శిశువిహార్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిథిలావస్థలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ ను తొలగించి వాటి స్థానంలో కొత్త క్వార్టర్లను నిర్మిస్తున్నామని, ఇందులో భాగంగానే అవసరమైనచోట 232 కోట్ల రూపాయలతో పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. ఇంకా ఎక్కడైనా ఇలాంటి స్థితిలో క్వార్టర్స్ ఉన్నట్లయితే గుర్తించి వాటిని స్థానంలో కొత్త వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్ రెడ్డిని ఆదేశించారు. నల్గొండ జిల్లా డీఎస్పీ కార్యాలయం 50 సంవత్సరాల క్రితం నిర్మించినది అయినందున త్వరలోనే ఈ కార్యాలయాన్ని కూలగొట్టి దాని స్థానంలో కొత్తది మంజూరు చేయిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి డిఎస్పి కార్యాలయంతో పాటు, ఏ ఆర్ కానిస్టేబుల్ క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నందున వాటికి కూడా మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు పనిచేస్తారని, అలాంటివారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. హింసను నిర్మించి శాంతియుత వాతావరణం నెలకొల్పడంతో పాటు, సమాజంలో మత్తుమందుల నిర్మూలన కు పోలీసులు కృషి చేస్తున్నారని, ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్లు మత్తుపదార్థాల నివారణకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐ జి ఇక్బాల్ , ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,దేవరకొండ ఏ సి పి మౌనిక, ఇతర పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

## 90 వేల రూపాయలు విలువైన గంజాయి స్వాధీనం

**మంగపేట, సెప్టెంబర్ 13 ( అక్షర కలం ) :**

ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని సీలేరు నుండి మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామానికి గంజాయి తరలిస్తున్న దుర్గాప్రసాద్, శ్రీనాథ్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 90 వేల రూపాయలు విలువైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబందించిన వివరాలను ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై తిరునగరి వెంకటరంగ సూరి శనివారం మంగపేట పోలీస్ స్టేషన్ లో వివరించారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 12 ( శుక్రవారం ) సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి ఫారెస్టు చెక్ పోస్ట్ వద్ద ఏటూరునాగారం బూర్గంపహాడ్ ప్రధాన రహదారిపై పోలీసుల వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక బజాజ్ ఆటో అనుమానాస్పదంగా మంగపేట వైపు వస్తుండగా పోలీసులు ఆటోని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఆటోలో 1.820 గ్రాముల గంజాయి లభించిందని పట్టుకున్న గంజాయి విలువ ప్రస్తుత మార్కెట్లో సుమారు 90 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన సతీష్ , సాగర్ , ఖలీమ్, దుర్గాప్రసాద్, శ్రీనాథ్ అనే వ్యక్తులు ఒక టీంగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని సీలేరు నుండి గంజాయిని తీసుకు వచ్చి చుట్టు పక్క ప్రాంతాలలో విక్రయిస్తున్నారని అదే క్రమంలో మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన శ్రీను అనే వ్యక్తికి గంజాయి ఇవ్వడానికి



వస్తూ వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు పట్టుపడ్డారని తెలిపారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి 1.820 గ్రాముల గంజాయి, ఒక బజాజ్ ఆటో, ఒక రెడ్మి ఫోన్ స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తిరునగరి వెంకటరంగ సూరి తెలిపారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై తిరునగరి వెంకటరంగ సూరి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి సేవించినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని , ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి గురించి పోలీసులకు తగిన సమాచారం అందిస్తే సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం అందజేస్తామని , సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై తిరునగరి వెంకటరంగ సూరి తెలిపారు. నిందితులని చాకచక్యంగా పట్టుకున్న మంగపేట ఎస్సై తిరునగరి వెంకటరంగ సూరిని, మంగపేట పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ అభినందించారు.

# కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలు అవసరం







## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, సెప్టెంబర్ 13 (అక్షర కలం )**

శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ పార్కులో కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద కుక్కల దత్తత కార్యక్రమాన్నినల్గొండ జిల్లాలో నిర్వహించడం పట్ల ఆయన అభినందించారు. ఒకవైపు కుక్కల సంతతి పెరగకుండా స్టెరిలైజేషన్ ఇస్తూనే, కుక్కలను కాపాడే ప్రయత్నం చేయాలని, ఎవరూ కుక్కలకు హాని చేయవద్దని, ఎట్టి పరిస్థితిలో చంపకూడదని అన్నారు. కుక్క కాట్ల పై ఇటీవలి సుప్రీం కోర్టు స్పందనను ఆయా ప్రస్తావించారు. నల్గొండ జిల్లాలో సుమారు 40 వేల కుక్కలు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తున్నదని,అయితే అమెరికా లాంటి దేశాల్లో కుక్కలను సైతం మనుషుల్లాగా చూస్తున్నారని, కుక్కలకు కూడా ఎంతో విలువ ఇస్తారని ,ప్రత్యేకించి కుక్కలకు ఫైవ్ స్టార్ హోటళ్లు ఉన్నాయని తెలిపారు. కుక్కలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారిని ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు







భవిష్యత్తులో పూర్తి సహకారం ఇస్తామని, ప్రజలు కుక్కల బారిన పడకుండా ఉండేందుకుగాను కుక్కలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన జిల్లా యంత్రాంగానికి సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇటీవల కాలంలో వీధి కుక్కలు కోతులు, పిల్లుల సంఖ్య పెరిగిపోయి వాటి దాడులు ఎక్కువ అవుతున్నాయని, వాటిని నివారించేందుకు కుక్కల దత్తత వ్యాక్సినేషన్స్, స్టరిలైజేషన్ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు మిగిలిపోయిన ఆహారాన్ని వీధుల్లో వేయడం, కుక్కలకు ఆహార పదార్థాలను అందించడం, తదితర కారణాలవల్ల కుక్కలు మనుషులపై దాడి చేస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో ఆహారాన్ని బయట పడవేయొద్దని కోరారు. కుక్కలను చంపడం నేరమని, అలా కాకుండా కుక్కల సంఖ్య పెరగకుండా స్టరీలైజేషన్ చేయడం వాక్సినేషన్ చేయడం వంటివి చేపట్టడం జరుగుతున్నదని, కుక్క కొరికిన వారు తప్పనిసరిగా రాబిస్ వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని, పెంపుడు కుక్కలకు ఇండ్లలో వ్యాక్సినేషన్ ఇప్పించాలని ఆమె తెలిపారు. నల్గొండ జిల్లాలో 92000 గృహాలు ఉండగా, సుమారు 5000 కుక్కలు ఉన్నాయని ఒక్కొక్కరుఒక్కో కుక్కను దత్తత తీసుకుంటే కుక్కల బెడద ఉండదని తెలిపారు. శనివారం నిర్వహించిన కుక్కల దత్తత కార్యక్రమంలో 49 కుక్కలను దత్తత ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్ మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, దేవరకొండ ఏసీపీ మౌనిక, అడిషనల్ రమేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి , పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

# దేశంలోనే అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువేలరీ గోయజ్ షాపింగ్ మాల్



- ప్రారంభించిన ప్రముఖ నటీమణి భాగ్యశ్రీ బోర్స్

- అద్భుతమైన ఆఫర్ లతో మీముందుకు గోయజ్ సిల్వర్ జ్యూవేలరీ

- దసరా సందర్భంగా కల్లుచదిరే



## సిల్వర్ ఆభరణాలు

## - కొత్త కొత్త డిజైన్ లతో ఆకర్షిస్తున్న ఆభరణాలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: రాష్ట్రాల్లో ప్రజల అభిరుచుల అనుగుణంగా అందరి మన్ననలు పొందుతున్న అతిపెద్ద సిల్వర్ జ్యూవేలరీ గోయజ్ జ్యువెలరీ. రాష్ట్రంలో అద్భుతమైన వెండి ఆభరణాల డిజైన్ లతో ప్రజలందరి మన్ననలు పొందే విధంగా 14వ స్టోర్ మన ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు వద్ద ప్రముఖ సినీనటి భాగ్యశ్రీ బోర్స్ చేతులమీదుగా ప్రారంభమైంది. ఇప్పటివరకు మన రాష్ట్రంలో ప్రజల అభిమానాన్ని పొంది సెప్టెంబర్13న బైపాస్ రోడ్డుకు అన్ని హంగులతో నూతన ఉత్సాహం తో ప్రారంభమైంది. సువిశాల పార్కింగ్, లెక్కకు మించి వెరైటీలు, అసమాన్యమైన సరికొత్త షాపింగ్ అనుభూతి తో ప్రారంభం అయి. అతిపెద్ద జ్యువేలరిగా నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు నూతన ఆఫర్ లను యాజమాన్యం ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లగ్జరీ, సంపదకు ప్రతీకగా ఉందని,



ఇక్కడ వచ్చే కస్టమర్లు పొందే అనుభవం అద్భుతంగా, విభిన్నంగా ఉంటుందని తెలిపారు. 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన స్టోర్ అందరి మనసుల్లో అందమైన అనుభవాన్ని ఇస్తుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఈనెల 13 నుంచి అక్టోబరు 5వరకు అద్భుతమైన ఆఫర్లతో అందరినీ ఆశ్చర్యపరుస్తుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. రూ. 1లక్ష విలువైన సిల్వర్ జ్యూవేలరీ కొనుగోలు చేస్తే రూ. 50వేలు సిల్వర్ జ్యూవేలరీ, రూ. 50వేలు విలువైన సిల్వర్ జ్యూవేలరీ కొనుగోలు చేస్తే రూ. 25వేలు విలువైన సిల్వర్ జ్యూవేలరీ, రూ. 25వేలు విలువైన సిల్వర్ జ్యూవేలరీ కొనుగోలు చేస్తే రూ.12,500 విలువైన సిల్వర్ జ్యూవేలరీ ఉచితంగా అందుతాయని నిర్వాహకులు తెలిపారు. అతితక్కువ ధరలతో అధిక డిజైన్ లతో ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ సందర్శించాలని నిర్వాహకులు కోరారు. ఈ విజయదశమి సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అద్భుతమైన ఆఫర్లను ఖమ్మం జిల్లా, పరిసర ప్రాంతము లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

# ఆదివాసి హక్కులు - చట్టాలపై సెమినార్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**అక్షయకాలం/ భద్రాచలం ప్రతినిధి**

భద్రాచలం మండలంలో ఆదివాసి అభ్యుదయ భవన్లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటించిన రోజు సెప్టెంబర్ పదమూడోవ తారీకు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆదివాసి హక్కులు చట్టాల పై సెమినార్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివాసి హక్కులు చట్టాలపై




అవగాహన పై మాట్లాడుతూ ఆదివాసులందరూ ఐకమత్యంతో ఉండి పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఖణవగ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...



# నూతన భవనాలను నిర్మించడం సంతోషం

జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన హంగులతో

నిర్మించిన ఏ.ఆర్ డీఎస్పీ,ఆర్.ఐ,ఆర్.ఎస్.ఐల (క్వాటర్స్) భవనాలను,శిశు విహార్ ను రోడ్లు భవనాల









మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారి చేతుల

మీదుగా ప్రారంభించడం జరిగింది.

నల్లగొండ,సెప్టెంబర్ 13 (అక్షరకలం )

ఈ కార్యక్రమంలో గౌరవ శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం, ఐ.జి.పి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యం.రమేష్, డి.ఐ.జి జోన్-6,మల్టీ జోన్ 2 ఇంచార్జ్ తఫ్సీర్ ఇక్బాల్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్,అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ ,ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎస్పి రమేష్,డీఎస్పీలు సీఐలు ఆర్.ఐలు ఎస్.ఐలు ఆర్.ఎస్.ఐలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ సంక్షేమమే లక్ష్యంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 6 కోట్ల 65 లక్షల వ్యయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు నూతన భవనాలను నిర్మించడం సంతోషం వ్యక్తం పరుస్తూ జిల్లా ఎస్పీ గారు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళ సిబ్బంది విధినిర్వహణలో ఉన్న సమయంలో పిల్లల సంరక్షణ కొరకు అన్ని సదుపాయాలతో కలిగిన శిశు విహార్ ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు.

## పురుషులతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే

# సమాజం అభివృద్ధి చెందుతుంది

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ, సెప్టెంబర్,13 (అక్షర కలం ):

శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 5 కోట్ల





రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి పెట్రోల్ పంపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, తాను 2004 సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు 15 కోట్ల వరకు రుణాలు ఇప్పించడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అన్ని పథకాల లబ్ధిని మహిళలకి ఇస్తున్నదని, ముఖ్యంగా ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటివి ఉదాహరణగా చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు కలిసికట్టుగా పని చేసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ భవిష్యత్తులో బాగా నడుస్తుందని, మెడికల్ కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల, ఇటు హైదరాబాద్ రహదారికి ,నాగార్జునసాగర్ రహదారికి చేరువలో ఉండటం, పెట్రోల్ పంపు తో పాటు, ఏవి చార్జింగ్ మిషన్, కేఫ్ టేరియా,సూపర్ మార్కెట్ వంటివి ఇక్కడ బాగా నడుస్తాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ ఆస్పత్రికి మంచి వైద్య సేవలు అందిస్తున్నదని, ఇటీవలే ఏ ఐ జి ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాల తో పాటు, జిజిహెచ్ ను దత్తత తీసుకున్నదని, కనగల్ లో పి హెచ్ డి లో గ్లాకోమా సెంటర్ ఏర్పాటు చేశామని, మహిళల ద్వారా కట్టంగూరు మండలం అయిటిపాములలో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మహిళలు బాగా పనిచేస్తే ఆర్థికంగా పురుషులతో పాటు, సమానంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సెర్ప్ సి ఈ ఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయ సంఘాలకు 20వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నామని, చిన్న సంఘాల ద్వారానే మహిళల్లో ధైర్యం వస్తుందని, ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే మహిళ ముందడుగు వేస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని స్వయం సహాయక మహిళా సంఘాలలోని సభ్యులకు ప్రతి ఇంటికి రుణం వెళ్లే విధంగా చూడాలని అన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్పగించగా, రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్ల ఆదాయం వస్తే నల్గొండ జిల్లాలో కోటీ 40 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ధాన్యం కొనుగోలులో సైతం 80 కోట్ల రూపాయల



ఆదాయాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలు రాష్ట్రంలో ఆదాయం అర్జించారని, ప్రభుత్వము మహిళల కోసం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో పాటు ఆరోగ్యం, పిల్లల చదువు, పౌష్టికాహారం అందించాలని, గ్రామాలలో గృహహింసకు వ్యతిరేకంగా మహిళలకు తోడుగా నిలవాలని, ఆరోగ్యం, సామాజిక భద్రత చూసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే మహిళలు వాణిజ్య, వ్యవసాయ రంగాలలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించుకోవాలని, నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు మూడవదని, మరో మూడు పెట్రోల్ పంపులు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు. ఐ ఓ సి ఎల్ జనరల్ మేనేజర్ సుదీప్ రాయ్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపుకలెక్టర్. జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ,ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫిష్ ఔట్లెట్ ను ప్రారంభించారు.




# చిర్రవూరి జీవితం ఆదర్శనీయం - నున్నా నాగేశ్వరరావు





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మీనర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మీనర్సయ్య వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ చిర్రవూరి లక్ష్మీనర్సయ్య స్థూపం వద్ద 17 వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చిర్రవూరి లక్ష్మీనర్సయ్య పాత్ర మరువలేనిది అని తెలిపారు. ధనిక కుటుంబంలో పుట్టి బుడుగు, బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు జీవించిన మహనీయుడు చిర్రవూరి లక్ష్మీనర్సయ్య అని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఉరి తీసిన సమయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే జైలు కు వెళ్లి శిక్ష అనుభవించారు అని పేర్కొన్నారు. జైల్ లో వుండి ఆనాడు ఖమ్మం టౌన్ లోని వార్డు మెంబర్ గా నామినేషన్ వేసి ఘన విజయం సాధించిన చరిత్ర ఆయనకు మాత్రమే దక్కింది అని కొనియాడారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ ఛైర్మన్ గా 35 సంవత్సరాలు సుదీర్ఘంగా నీతి, నిజాయితీ గా ప్రజా పరిపాలన అందించిన ఘనత సిపిఎం పార్టీ ఛైర్మన్ చిర్రవూరి లక్ష్మీనర్సయ్య కే దక్కుతుంది అని తెలిపారు. సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గా పార్టీ ని ఈ జిల్లాలో అభివృద్ధి పరచడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం అని తెలిపారు . ఒకసారి ప్రజా ప్రతినిధి అయితే కోట్ల రూపాయలు సంపాదించి ఈ సమాజంలో 35 సంవత్సరాలు ఛైర్మన్ గా వుండి నిజాయితీగా పని చేసిన చిర్రవూరి లక్ష్మీనర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని తెలిపారు. నగరంలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి టౌన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ప్రజా పరిపాలన చేశారని తెలిపారు. ముందుచూపు తో ఆనాడే ఖమ్మంలో రహదారులు, డ్రైనేజీ లు, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పించారు అని తెలిపారు. నేడు ఆయన చేసిన అభివృద్ధి నేటికీ ఖమ్మం నగరంలో కనపడుతుంది అని తెలిపారు. 40 సంవత్సరాలు ముందే త్రాగు నీరు కోసం దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ఆయన హయాంలో నిర్మాణం చేశారు అని నేటికీ దాని ద్వారానే ప్రజలకు తాగు నీరు అందుతుంది అని తెలిపారు. ఖమ్మం అభివృద్ధి కి ఆనాటి సిపిఎం పార్టీ పరిపాలనా ప్రధాన కారణం అని తెలిపారు. రాబోయే కాలంలో చిర్రవూరి లక్ష్మీనర్సయ్య ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, మాదినేని రమేష్, ఎంఏ జబ్బర్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, ఎం ఏ ఖయ్యాం, ఎస్.కె నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గురువును సన్మానించి, సహాయం అందజేసిన చిట్యాల లారీ మెకానిక్ లు

చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)



తమకు విద్య నేర్పిన గురువు పరిస్థితి తెలుసుకొని శిశువులు అంతా కలిసి శనివారం ఆయన ను సన్మానించారు. అనంతరం 22,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన లారీ మెకానిక్ మేస్త్రి గుమ్మ ప్రసాద్ గతంలో చాలామందికి మెకానిక్ పని నేర్పించి వారికి ఉపాధి కల్పించేలా కృషి చేశారు. మంచి స్థితిలో ఉన్న శిష్యులు తన పరిస్థితిని తెలుసుకొని సన్మానించినందుకు ఆయన ఎంతో సంతోషించారు. ఈ సందర్భంగా గుమ్మి ప్రసాద్ మాట్లాడుతూ తన వద్ద పని నేర్చుకున్న శిష్యులు తనను గుర్తుపెట్టుకుని వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని, తన శిష్యులు భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందాలని వారిని ఆశీర్వదించారు. తను నేర్పిన విద్యను శిష్యులు మరికొంతమందికి నేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బషీర్, బెల్లంకొండ రామకృష్ణ, ఆరుద్ర శ్రీనివాస్, ఆలయ బ్రహ్మయ్య , మహేందర్రెడ్డి, ఎస్ కే ఇబ్రహీం, ఎండి మన్సూర్, ఎస్కే నాగూర్, ఎస్కే కరి ముల్లా, ఊట్కూరి బాలకృష్ణ, దర్శనపు సోమయ్య , డివి రావు తదితరులు పాల్గొన్నారు..

# విద్యానగర్ కాలనీ సమస్యలపై పాదయాత్ర

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:






ఖమ్మం పట్టణం విద్యానగర్ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కాలనీ వాసులు, నెలల తరబడి అధికారుల చుట్టు తిరగడమే కానీ ఈ కాలనీ సమస్య లు పట్టించు కోవడం లేదని,డ్రైనేజ్ లు లేకపోవడం తో చిన్న వర్షానికి రోడ్లు అన్నీ మునిగి పోతున్నాయి అని,,విద్యుత్ ఏర్పాటు చేయడం లేదని కనిసం అడ్రెస్ బోర్డులు లు కూడా ఏర్పాటు చేయలేదని, ఏ సమస్య పై అధికారుల చుట్టు తిరిగిన సమస్య పరిస్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు, మాసమస్యలు పట్టించుకోకుండా ఇలానే వ్యవహరిస్తే ఏ నాయకుడిని వచ్చే ఎన్నికలకి మా వీధుల వెంట తిరగనియ్యంఅని అన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955